RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి95 పేజీలు 04శుక్రవారం19సెప్టెంబర్2025



# బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా..

## కేటీఆర్‌కి పొంగలేటి సవాల్!

మన సాక్షి గొంతుక డెస్క్ ఎప్పటికో మూడున్నర సంవత్సరాల తర్వాత వచ్చే అసెంబ్లీ ఎన్నికల గురించి కాకుండా.. త్వరలో వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గురించి కేటీఆర్ ఆలోచించాలని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బచ్చా గాడిని పెట్టి గెలిపిస్తా అంటూ కేటీఆర్‌కి పొంగలేటి సవాల్ విసిరారు. మూడున్నర సంవత్సరాల తర్వాత నువ్వు ఇండియాలో ఉంటావా? లేదా ఫారిన్‌లో ఉంటావా? అంటూ విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో మీకు ఎన్ని సీట్లు వచ్చాయో.. స్థానిక ఎన్నికల్లో కూడా అంతే సీట్లు వస్తాయని పొంగులేటి వ్యాఖ్యానించారు.

# దసరాకు

## ప్రత్యేక బస్సులు

మన సాక్షి గొంతుక డెస్క్ బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రజలకు రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.పండుగలకు రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను బస్సులను నడపడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించింది. ఈ నెల 20 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక బస్సులను నడపనుంది. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న ఉన్నందున.. ఈ నెల 27 నుంచే సొంతూళ్లకు ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముండటంతో ఆ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచనుంది.






# కల్కి 2 నుంచి దీపికా పదుకొణె అవుట్..

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రభాస్ - నాగ్ అశ్విన్ కాంబో మూవీ "కల్కి పార్ట్ 2" నుంచి షాకింగ్ అప్డేట్ వచ్చింది. ఈ సినిమాలో స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె నటించబోవడం లేదని వైజయంతీ మూవీస్ సంస్థ తమ అధికారిక ఎక్స్ అకౌంట్ ద్వారా ప్రకటన చేసింది.

# అన్ని మతాలను గౌరవిస్తాను

మన సాక్షి గొంతుక డెస్క్సీజేఐ చేసిన వ్యాఖ్యలపై వివాదం చెలరేగింది. విష్ణువుపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం హిందువుల మనోభావాలను దెబ్బతీశాయని పలువురు న్యాయవాదులు బహిరంగ లేఖ రాశారు. మరికొందరు ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. చర్యల కోసం రాష్ట్రపతికి లేఖ రాశారు. ఈ మొత్తం వివాదంపై సీజేఐ గవాయ్ స్పందిస్తూ.. " నేను చేసిన వ్యాఖ్యలనున సోషల్ మీడియాలో ఒక నిర్దిష్ట పద్ధతిలో చిత్రీకరించారని ఎవరో నాకు చెప్పారు. నేను అన్ని మతాలను గౌరవిస్తాను" అని ఆయన అన్నారు. సోషల్ మీడియా దెబ్బను నేపాల్‌లో సీజేఐ పోల్చారు.




# ఆ వార్తలను ఖండిస్తున్నా



మన సాక్షి గొంతుక డెస్క్ నా పైన వచ్చే తప్పుడు వార్తలు, అబద్ధాలను తీవ్రంగా ఖండిస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో ఒకసారి ఎంపీ, ఎమ్మెల్సీ, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు కాంగ్రెస్ పార్టీ అన్నా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ అన్నా ఎంతో అభిమానం. మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం. నేను రాజీనామా చేస్తున్నానని, పార్టీ మారుతున్నానని, పార్టీ పెడుతున్నానని తప్పుడు వార్తలు రాస్తున్నారు. దుష్ప్రచారాలను నమ్మొద్దు' అంటూ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు

# తాటి చెట్టు నరకాలంటే

## కలెక్టర్ అనుమతి తప్పనిసరి



మన సాక్షి గొంతుక డెస్క్ తాటి చెట్టు నరకడానికి జిల్లా కలెక్టర్ అనుమతి తప్పనిసరి అని తమిళనాడు ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీ చేసింది. తాటి చెట్లను వేళ్లతో సహా నరికి అమ్మడం మరియు ఇటుక బట్టీలలో ఉపయోగించడాన్ని నిరోధించడానికి ఈ ఉత్తర్వును జారీ చేసింది.నరికిన ఒక చెట్టుకు బదులుగా పది చెట్లను నాటి, పెంచాలని కూడా తమిళనాడు ప్రభుత్వం ఆదేశించింది.తాటి చెట్లను రక్షించాలనే ఉద్దేశంతో తమిళనాడు ప్రభుత్వం ఈరోజు (సెప్టెంబర్ 18) ఈ కొత్త ఉత్తర్వును జారీ చేసింది. తాటి చెట్లు నరకడానికి జిల్లా కలెక్టర్ నుండి అనుమతి తీసుకోవడం తప్పనిసరి అని ప్రభుత్వం ప్రకటించింది. తాటి చెట్లను నరికి అమ్మడం మరియు ఇటుక బట్టీలలో ఉపయోగించడంపై నిషేధం విధించబడింది.

## ప్రజా శ్రేయల కోసం రాత్రింబవలు తాజా మాజీ

## కార్పొరేటర్ దొంత శ్రీనివాస్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//33 వ డివిజన్ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ మున్సిపల్ అధికారులకు ఆదేశాల మేరకు (సీజర్ వ్యాధి నిర్మూలన కోసం) దోమల నివారణ కోసం ఫాగ్ స్ప్రే చేయించిన తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్.రాత్రింబవళ్లు ప్రజాసేవలో డివిజన్ కార్పొరేటర్.. ప్రజా శ్రేయస్సు కోసం (ఎల్లవేళలా) అహర్నిశలు కృషి చేస్తా...రామగుండం మున్సిపల్ పరిధి స్థానిక 33వ డివిజన్ లో డివిజన్లోని పలు కాలనీలలో ప్రజా శ్రేయస్సు కోసం డివిజన్ లో ప్రజలకు ఎలాంటి అనారోగ్యం పాలు కాకుండా ఉండడం కోసం డివిజన్ లో దోమల నివారణ కోసం బస్తీలలో ఫాగ్ స్ప్రే చేయించడం జరిగింది...ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ మాట్లాడుతూ: ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ప్రజా శ్రేయస్సు కోసం వర్షాకాలంలో దోమల వల్ల సీజన్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఫాగ్ స్ప్రే చేయించడం జరిగింది.. అలాగే ప్రజలందరూ చుట్టూ పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు...

# రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు తక్షణమే భర్తీ చేయాలి...

## బీసీ నేత ధనుంజయ నాయుడు డిమాండ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 18 హైదరాబాద్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను



తక్షణమే భర్తీ చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బీసీ నేత జడ శ్రీనివాస్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మరో బీసీ నేత జక్కుల రమేష్ తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ... ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకే తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయాలని గ్రూప్ 1 ఫలితాలపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ కు వెళ్లకుండా గ్రూపు 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యంగా భావి భారత పౌరులైన విద్యార్థులకు, సంబంధించిన విధానాన్ని సక్రమంగా నిర్వర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నే కాకుండా విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 30 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని విద్యార్థులకు సంబంధించిన సబ్జెక్టులు బోధించేందుకు సరైన సిబ్బంది లేరని ముఖ్యంగా మ్యాథ్స్, సైన్సు, ఇంగ్లీషు బోధించేందుకు టీచర్లు లేక ఇతర రాష్ట్ర విద్యాలతో పోల్చుకుంటే పోటీ పరీక్షల్లో మన రాష్ట్ర విద్యార్థులు వెనుకబడిపోతున్నారన్న నిజాన్ని పాలకులు గ్రహించాలని కేవలం ఎన్నికల కొరకు ప్రజాకర్షణ పథకాలు పెట్టడం వల్ల రాష్ట్ర ఆర్థికంగా కుదేలు అయిపోయిందని ఒకపక్క ఫీజు రియంబర్స్మెంట్ అందక స్కూళ్లు, కాలేజీలు మూతపడే పరిస్థితి దాపురించిందని మరోపక్క ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేశారని అంగన్వాడీ టీచర్ల సమస్యలు అలాగే పరిష్కృతగా ఉన్నాయని బీసీ రిజర్వేషన్లు కూడా అయోమయంతో ఉండి స్థానిక ఎన్నికలు జరుగుతాయా లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారని ఇంకా ముఖ్యంగా యూరియా కొరకు రైతులు పడుతున్న వెతలు వర్ణనాతీరవని ఇంత గందరగోళం మధ్య ప్రభుత్వం నడుస్తున్నదని రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల పట్ల శ్వేత పత్రం విడుదల చేసి తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అందరి సలహాలు తీసుకొని ముందుకు సాగాలని ప్రజలకు అవసరమైన విద్య విషయంలోనూ వైద్యం విషయంలోనూ అలసత్వం ప్రదర్శించకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టి ముందుకు సాగాలని ఆయన హితవు పలికారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామం ఏనుగుచెరువు తండాకు .. చెందిన మోతి స్వర్గస్తులయ్యారు..కీ,,, శే,, భర్త టీక్య నాయక్, మోతి బుధవారం మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న బూరుగుల నవీన్ కుమార్ కుటుంబ అవసరాల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో రఘునాయక్, కృపానందం, యేసురత్నం, పెద్దల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ అందజేయడం జరిగింది

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే

## ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్





మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని// పెద్దపెల్లి జిల్లా బసంత్ నగర్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల ఆరోగ్యశ్రీ తో పాటు ఖర్చు ఎక్కువ అయినట్లయితే ఎల్ ఓ సి ఇస్తున్నాం ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ బసంత్ నగర్ లో మెగా వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన రామగుండం శాసనసభ్యులు శ్రీ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్పాలకుర్తి: మండలం బసంత్ నగర్ లోని వర్కర్స్ క్లబ్ ఆవరణలో మక్కాన్ సింగ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ ప్రారంభించారు అలాగే సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆయన పరిశీలించారు. అదేవిధంగా పరిసర గ్రామాల ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం మని పేర్కొన్నారు. అధిక శాతం కార్మిక కుటుంబాలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు అంతే కాకుండా వ్యాధులను గుర్తించి మెరుగైన వైద్య సేవల కోసం అవసరమైతే హైదరాబాద్ ఆస్పత్రికి పంపిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు మనకు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు ఆరోగ్య విషయంలో ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఈ శిబిరంలో వైద్యులు క్యాస శ్రీనివాస్, లక్ష్మీ వాణి, నాగిరెడ్డి, అనీష్ పబ్బా, రాజశేఖర రెడ్డి, నాగరాజు, రాజీవ్, గోపికాంత్ తదితరులున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు . మాజీ మేయర్ అనిల్ కుమార్. బయ్యపు మనోహర్ రెడ్డి. సుర సమ్మయ్య. పరిష వేణి శ్రీనివాస్.పాల్గొన్నారు

# డిజెఎఫ్ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక..

## జిల్లా అధ్యక్షుడిగా కన్నూరి రాజు..

మన// సాక్షి //గొంతుక//గోదావరిఖని//డిజేఎఫ్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మనసాని



కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగినటువంటి డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డీజేఎఫ్) జిల్లా కమిటీ ఎన్నికల్లో భాగంగా నూతన కార్యవర్గం జిల్లా అధ్యక్షుడిగా కన్నూరి రాజు, ప్రధాన కార్యదర్శిగా కన్నూరి జైష్ కుమార్, కోశాధికారిగా పెయ్యాల రమేష్ ను ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది.అనంతరం జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షులు కన్నూరి రాజు మాట్లాడుతూ డీజేఎఫ్ యూనియన్ లో ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు పదిలక్షల ప్రమాద బీమా, జర్నలిస్టుల హక్కుల కోసం,జర్నలిస్టుల ఫీజులో 50% రాయితీ కోసం,జర్నలిస్టుల పై పెట్టిన అక్రమ కేసులపై పోరాడతామని పత్రిక,మీడియా ద్వారా మీడియా ద్వారా తెలియ పరచడం జరిగింది.జిల్లా అధ్యక్షులు కన్నూరి రాజు కార్యవర్గాన్ని నియమించడం జరిగింది.జిల్లా ఉపాధ్యక్షులు గా వెన్నంపల్లి శ్రీనివాస్,మాతంగి లక్ష్మి రాజాం,బయ్యపు ప్రభంజన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ గా దేవి రాజలింగం,జిల్లా సంయుక్త కార్యదర్శి గా నాగండ్ల రవి కుమార్,ప్రచార కార్యదర్శి గా ఎమ్. శ్రవణ్ కుమార్ గా ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ డిజెఎఫ్ పిఆర్ఓ మామిడి స్వామి,జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్,డిజెఎఫ్ ఉపాధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్,ప్రభంజన్ రెడ్డి,మాతంగి లక్ష్మీరాజ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రాజలింగం,ప్రచార కార్యదర్శి శ్రావణ్ కుమార్,కొమ్మ గళ్ళ బాబు,వోడ్నాల లత, వొడ్నాల తిరుపతి,డిజెఎఫ్ సభ్యులు షకీర్,ఆలూవల రాజేందర్,రవి తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి మండలంలో 'చేపల పులుసు సంచార విక్రయ వాహనం'

## ప్రారంభం చేసిన ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//పాలకుర్తి మండలం బసంత్ నగర్ గ్రామంలోని వర్కర్స్ క్లబ్ ప్రాంగణంలో "సహకార ఇందిర మహిళ శక్తి మహిళ భరోసా సమాఖ్య" ఆధ్వర్యంలో చేపల విక్రయానికి వినూత్నమైన సంచార వాహనాన్ని ఎమ్మెల్లే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ వాహనాన్ని ప్రారంభించారుఈ సంచార విక్రయ వాహనం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నేరుగా వారి ఇంటి వద్దకే శుభ్రంగా తరిగిన చేపలు మరియు ప్రసిద్ధమైన చేపల పులుసును సరసమైన ధరకు అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబనకు తోడ్పాటుగా ఉండేలా, గ్రామీణ అభివృద్ధికి దోహదపడేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది.ఈ వాహనం ప్రారంభంతో పాటు మహిళా శక్తి సమాఖ్య సభ్యులకూ శిక్షణ, ఆర్థిక వనరులు, మార్కెటింగ్ మద్దతు లభిస్తున్నాయి. ఇది ఒక వైపున మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,ప్రతి గ్రామంలో మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకొని, కుటుంబానికి ఆదాయం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈ చేపల విక్రయ వాహనం ఒక మంచి ప్రారంభం. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇటువంటి మోడల్ ను విస్తరిస్తాం,అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాలకుర్తి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ బయ్యపు మనోహర్ రెడ్డి పరిషవేని శ్రీనివాస్ సూర సమ్మయ్య అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల మండల అధ్యక్షుడుగా కలకోట్ల రాజేష్.



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 18 హైదరాబాద్ జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్ హెచ్ ఆర్ సి మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శిలను ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల అధ్యక్షుడు కలకోట్ల రాజేష్ , ప్రధానకార్యదర్శి వేల్పుల గణేష్ మాట్లాడుతూ మా నియమకానికి సహకరించినటువంటి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య హన్మకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం , జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన మహేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉచ్చత శ్రీకాంత్, విసంపెల్లి నగేష్, నెహ్రూ నాయక్, గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు, ప్రధాన కార్యదర్శి సంగం రమేష్, పరకాల మండల అధ్యక్షుడు రత్న ప్రశాంత్, ప్రధానకార్యదర్శి పల్లెబోయిన రాజు, దామెర అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం నగరంలోని ఆయన నివాసంలో శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, మాజీ ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసి, బొకే ఇచ్చి, శాలువాతో ఘనంగా సత్కరించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్ మాట్లాడుతూ మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని, మరెన్నో ఉన్నత పదవులను సాధించాలని, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్టు పేర్కొన్నారు. మాజీ ఎంపీని కలిసిన వారిలో రఘు, శ్రీనివాస్ ఉన్నారు.

# మహాసభలను విజయవంతం చేద్దాం



మన సాక్షి గొంతుక. రంగా రెడ్డి జిల్లా బ్యూరోశంషాబాద్, మహేశ్వరం కందుకూరులో ఈనెల 26న జరగనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మూడో మహాసభలను విజయవంతం చేద్దామని రాజేంద్రనగర్ నియోజకవర్గ కమిటీ సభ్యులు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు తీర్మానించారు. జిల్లా మహాసభల గోడపత్రికను గురువారం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, మైలార్దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు అలమనేటి గోపాల్, కార్యదర్శి ఇలిటం బుచ్చన్న, మాజీ అధ్యక్షుడు కలాల్ సుదర్శన్ గౌడ్, సలహాదారు కోళ్ల యాదయ్య, ఎం. శ్రీనివాస్, పి. శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్కాజ్గిరి యందు ఘనంగా హిందీ దినోత్సవం



మన సాక్షి గొంతుక న్యూస్/మల్కాజిగిరి: ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు మరియు దేశభక్తి గీతాలు,కవిత,ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. పాల్గొన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ, బహుమతులు అందజేశారు. అదేవిధంగా గత సంవత్సరంలో కూడా వార్షిక పరీక్షలలో 99 మార్కులు సాధించినటువంటి 35 మంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వటం జరిగింది. వార్షిక పరీక్షలలో కళాశాలలలో అత్యధిక మార్కులు సాధించినటువంటి నిత్యసత్యనాయుడు, బిందు,మాధవి రత్నం లకు విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి మాట్లాడుతూ హిందీ భాష యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. హిందీ భాష నేర్చుకోవడంలో ఉన్న తృప్తి ఏ భాషలో ఉండదని భాష సరళంగా మధురంగా తొందరగా అర్థం అయ్యేవిధంగా ఉంటుందన్నారు. మాతృభాష తెలుగును మరువకుండా,దేశ భాష హిందీని నేర్చుకోవాలని తెలియజేశారు. హిందీ అధ్యాపకులు డాక్టర్.గోపి మాట్లాడుతూ దేశ సమైక్యతను చాటేది హిందీ భాషేనని దేశ విదేశాలలో కూడా హిందీని నేర్చుకుంటున్నారని ప్రపంచంలోనే మూడవ స్థానంలో హిందీ మాట్లాడే వాళ్ళు ఉన్నారని వివిధ విశ్వవిద్యాలయంలో కూడా హిందీ భాషను నేర్చుకుంటున్నారని మరియు రాష్ట్ర అంతర్రాష్ట్రీయ రంగాలలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని హిందీ భాష నేర్చుకోవటం వల్ల సమా సమాజంలో గౌరవంగా బ్రతకగలమని తెలియజేశారు. రష్యాలో కూడా ఈ భాష నేర్చుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో విద్యాసాగర్ రెడ్డి,శోభ,రమణకుమారి,చంద్రశేఖర్,శృతి,జగన్,నవనీత ,భాస్కర్ రెడ్డి,సంతోషి లక్ష్మి,రాజమౌళి,పద్మజా శారద,భబిత,అరుణ,వాసంతి హసీనా,రైముద్దిన్ రాజ్ కుమార్ విజయ్,ఆది శ్రీనివాస్,కల్పన,వంశీ,ఆగస్టిన్ పాల్ ఝాన్సీ,సాయిబాబా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## మల్లు భట్టి విక్రమార్కకి అభినందనలు

# తెలిపిన గోవిందపురం గ్రామ ప్రజలు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్

బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామంలో నూతనంగా 6.3 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉమ్మినేని బాబు అసిస్టెంట్ లైన్మెన్ అర్జున్ హెల్పర్ తగరం రమేష్ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేసిన ప్రతి ఒక్కరూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలియజేశారు.




# దసరాకు తెలంగాణ ఆర్టీసీ 7754 ప్రత్యేక బస్సులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్

మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 18 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ నెల 20 నుంచి అక్టోబరు 2 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 7754 ప్రత్యేక సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. అందులో 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించింది. అంతేకాకుండా పండగలకి సొంతూళ్లు వెళ్లినవారు తిరుగుపయనంలో ఎలాంటి ఇబ్బంది పడకుండా. అక్టోబర్ 5, 6 తేదీల్లోనూ రద్దీకి అణుగుణంగా బస్సులు నడిపేందుకు తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ సిద్ధమవుతోంది.




# శంషాబాద్‌లో అక్రమ నిర్మాణాల పై హైడ్రా గరంగరంగం

మల్లన్నగడ్డ చెరువులో షెడ్డును కూల్చివేత %-% నోటీసులు పట్టించుకోని యజమాని

మన సాక్షి గొంతుక శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్నగడ్డ చెరువులో ఎఫ్టిఎల్‌లో అక్రమంగా నిర్మించిన భారీ షెడ్లపై హైడ్రా అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై స్థానిక ప్రజలు పలుమార్లు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేయడంతో, బృందం గురువారం ఉదయం అక్కడికి చేరి దండయాత్ర చేసింది. ఇంతకుముందే షెడ్డు యజమానికి నోటీసులు జారీ చేసినా పట్టించుకోకపోవడంతో, హైడ్రా సిబ్బంది చెరువు పరిధిలో ఏర్పాటు చేసిన భారీ షెడ్డు, వాటర్ ట్యాంక్ వెంచర్‌లోని నిర్మాణాలను కూల్చివేశారు. చెరువులు, ఎఫ్టిఎల్ ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలకు అవకాశం ఇవ్వబోమని అధికారులు స్పష్టం చేశారు. "ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చెరువు ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం. ఎఫ్టిఎల్‌ను భద్రపరచడం మా బాధ్యత" అని హైడ్రా అధికారులు హితవు పలికారు. ప్రజల ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించి, అవసరమైతే శంషాబాద్ పరిధిలోని మరిన్ని అక్రమ నిర్మాణాలపై కూడా ఇలాంటి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# కుమ్మరి రాములు మృతి పట్ల దిగ్భ్రాంతి

## కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి



షాద్‌నగర్, సెప్టెంబర్ 17 (మన సాక్షి గొంతుక): కేశంపేట మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుమ్మరి రాములు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కొత్తపేటలోని రాములు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5,000 అందజేయగా, స్థానిక మాజీ సర్పంచ్ నవీన్ కుమార్ మరో రూ.5,000 అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, "రాములు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన నిజాయితీ గల నాయకుడు. ఆయన మృతి గ్రామానికి పెద్ద లోటు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లేకర్ నవీన్ కుమార్, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, పోమలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, నాయకులు నాగిళ్ల వెంకటేష్, జగన్ రెడ్డి, యాదయ్య, క్రిష్ణ, కుమార్ గౌడ్, రజినీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు శంకర్‌పల్లి జన్వాడలో 69వ ఎస్ జిఎఫ్ క్రికెట్ సెలక్షన్స్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి) నేడు శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడలో 69వ ఎస్ జిఎఫ్ క్రికెట్ సెలక్షన్స్ క్రికెట్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని శంకర్‌పల్లి జోనల్ సెక్రెటరీ ప్రభాకర్ తెలిపారు. శంకర్‌పల్లి జోన్ లోని అన్ని పాఠశాలల క్రీడాకారులు అందరూ సద్వినియోగపర్చుకోగలరని కోరారు. ప్రతి పాఠశాల నుండి అండర్ -14 బాలురు ముగ్గురు క్రీడాకారులు మాత్రమే (2012 జనవరి 1తరువాత జన్మించినవారు)అండర్ -17 బాయ్స్ ముగ్గురు క్రీడాకారులు మాత్రమే (2009 జనవరి 1తరువాత జన్మించిన వారు) ప్రతి ఒక్కరు తమ పాఠశాల నుండి బోనఫైడ్, ఆధార్, ఎలిజిబిలిటీ, ఫారం నింపి తప్పకుండా తీసుకొని రావాలి, లేనిచో క్రీడల్లో పాల్గొనుటకు అవకాశం ఉండదన్నారు. అందరూ గమనించాలన్నారు. (ఎవరి క్రికెట్ కిట్టు వారే తీసుకురావాలి) మరిన్ని వివరాల కొరకు ఈ నెంబర్ ను (9912183921) సంప్రదించాలన్నారు.

## డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా బయ్యపు ప్రభంజన్ రెడ్డి నియామకం..

మన//సాక్షి //గొంతుక //గోదావరిఖని//డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మనసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పెద్దపెల్లి జిల్లా డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు కన్నూరి రాజు, బయ్యపు ప్రభంజన్ రెడ్డి ని డి జె ఎఫ్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ నియామకం తక్షణ అమల్లోకి వస్తుందని, కన్నూరి. రాజు పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా బయ్యపు ప్రభంజన్ రెడ్డి మాట్లాడుతూ, నా పైన నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన డి జె ఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసని కృష్ణారెడ్డి, డీజే ఎఫ్ జాతీయ పిఆర్ఓ మామిడి స్వామి, కీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్,అలాగే జిల్లా అధ్యక్షుడు,కన్నూరి రాజు కి బయ్యపు ప్రభంజన్ రెడ్డి, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



## ఫ్లెక్సీ వర్క్ చేసుకుంటూ జీవనం దాతలు ఆదుకోగలరు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడు వాడుకున్నోళ్ళే, వ్యక్తితో ఆడుకున్నోళ్ళే ఇప్పుడు కష్టాల్లో ఉన్న కర్రె నరేష్ మీద కనికరం చూపించాల్సింది పోయి కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదంటే ఇంతకు మించిన దౌర్భాగ్యం బహుశా మరొకటి ఉండదేమోఆపదలో ఆదుకున్నవాడే నిజమైన స్నేహితుడు అంటారు.తాకిన వేలుకే మళ్ళీ మళ్ళీ దెబ్బ తగిలినట్లు గా ఉంది బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన మన కర్రె నరేష్ (చిట్టి) పరిస్థితి. మండలంలో పలు పార్టీల ఫ్లెక్సీలు డిజైనింగ్ చేస్తూ జీవనం గడిపేవాడు. కానీ ఆపద మీద ఆపద రావడంతో కోలుకోలేని పరిస్థితిలోకి వెళ్ళిపోయాడు.గత మూడు నెలల కిందఅనగాసరియగుతేది:03/06/2025 రోజున హార్ట్ స్ట్రోక్ రావడంతో బంధువులు మరియు స్నేహితుల సహకారంతో లక్ష్మక్కపల్లి ఆర్ వి ఎం ఆసుపత్రిలో స్టంట్ వేయించుకోవడం జరిగింది. వైద్యుల సూచనల మేరకు బెడ్ రెస్ట్ తీసుకుంటుండగా ఉన్న రోగం చాలదన్నట్టు ఉన్నపళంగా మరొక రోగం వెన్నుపూస రూపంలో రాగా అదే లక్ష్మక్కపల్లి ఆర్ వి ఎం ఆసుపత్రిలో వెన్నుపూసకు ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది.చికిత్సానంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి తన ఇంటికి క్షేమంగా తిరిగి వచ్చిన సందర్భంగా అతని ఇంటికి వెళ్లి పరామర్శించిన అతని ఆప్తులు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, కొడవటూర్ దేవస్థాన డైరెక్టర్ మొద్దు భాస్కర్,బచ్చన్నపేట మండల యువ నాయకులు కళ్లెం రమేష్, బొట్టు గణేష్.అధైర్య పడొద్దు అండగా ఉంటామని నరేష్ కు మరియు అతని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు.



## గడ్డం రంజిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాండురంగారెడ్డి

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం అని కి చెందిన పాండు రంగారెడ్డి మాట్లాడుతూ....చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, సీనియర్ నాయకులు అందుగుల సత్యనారాయణ, ఎగ్గిడి కృష్ణ కురుమ, ఉండెల బాబు రావు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ బాగుండాలిఅని కోరుకునే వ్యక్తిత్వం,అందర్నీ చిరునవ్వుతో పలకరించే తత్వం.కల్మషం లేని వ్యక్తి,చెరగనిచిరునవ్వు,చెదరని ఆత్మవిశ్వాసం, మాట ఇస్తే తప్పనితనం, పేదల గురించి ఆలోచించే తత్వం ఇవ్వన్నీ కలబోసిన నాయకుడు రంజిత్ రెడ్డి వారు ప్రజా సేవలో కొనసాగాలని అని అన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

## నరక కూపంగా ఫతేనగర్ ఫ్లై ఓవర్..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 18 హైదరాబాద్ బాలానగర్ నుండి ఫతేనగర్ ఫ్లైఓవర్ మీదుగా బల్కంపేట అమీర్ పేట్ ఎర్రగడ్డ ఎస్సార్ నగర్ పంజాగుట్ట బేగంపేట వెళ్లే వేలాది వాహనాలు ఫతేనగర్ ఫ్లైఓవర్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. పురాతన కాలంలో కట్టిన ఆ బ్రిడ్జి శిథిలా వ్యవస్థకు చేరుకొని ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో కొనసాగుతుంది. ఈ విషయమే గత ప్రభుత్వం దృష్టికి బాలానగర్ ప్రాంతానికి చెందిన వివిధ రకాల పార్టీలకు చెందిన నాయకులు విషయం తీసుకెళ్లగా ఫతేనగర్ బ్రిడ్జ్ నూతన బ్రిడ్జ్ మంజూరు అయ్యింది. కానీ బాలానగర్ నుండి ఫతేనగర్ బ్రిడ్జి వరకు ఉన్న ఇంటి యజమానులు కోర్టుకు వెళ్లడంతో ఆ సమస్య జటిలంగా మారింది. నిత్యం వేలాది వాహనాలు వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జ్ వర్షానికి పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదం అంచున కొనసాగుతుంది. గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతూ వాహనదారులను ముప్పు తిప్పలకు గురవుతున్నారు. అయినా కూడా ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే ఇటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. బల్కంపేట ఎల్లమ్మ దర్శనానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రకాల పార్టీల మంత్రులు అగ్ర నాయకులు అమ్మ దర్శనానికి వచ్చి పోతూ ఉంటారు కానీ ఫతేనగర్ ఫ్లైఓవర్ వైపు వారు కన్నెత్తి చూడడం లేదు అని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై జోక్యం చేసుకొని ఫతేనగర్ ఫ్లైఓవర్ పునర్నిర్మాణానికి చొరవ చూపాలని బాలానగర్ ప్రాంతవాసులు కోరుతున్నారు. ప్రస్తుతం ఫ్లై ఓవర్ పై ఉన్న థార్ రోడ్డును వేయాలని లేకపోతే బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని పలురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో విధులు నిర్వహించే ట్రాఫిక్ కానిస్టేబుల్స్ మక్కల మల్లేష్ వెంకటేష్ తాత్కాలికంగా డస్ట్ తీసుకువచ్చి గుంతల్లో వేసి ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాలు సాఫీగా వెళ్లే ప్రయత్నాలు చేశారు. ఆ దారిన వెళ్లే వాహనదారులు ఆ ఇద్దరు కానిస్టేబుల్స్ చేసిన సహాయాన్ని మెచ్చుకున్నారు. ప్రభుత్వ పెద్దలు సమస్యను పట్టించుకోకపోయినా విధులు నిర్వహిస్తూ ట్రాఫిక్ అంతరాయం కాకుండా వారు చేసిన పనిని పలువురు వాహనదారులు అభినందించారు.

## వికలాంగుని అడుగులకు బాసటగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### సహాయక కర్రలు అందజేత.. సంతోషం వ్యక్తం చేసిన శ్రీనివాసులు



షాద్‌నగర్, సెప్టెంబర్ 18 (మన సాక్షి గొంతుక):కందివనం పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి దగ్గరికి వికలాంగుడు శ్రీనివాసులు చేరి తన బాధ చెప్పుకున్నాడు. “నడవడానికి చేతికర్రలు లేవు సార్.. ఎటు వెళ్లలేకపోతున్నా.. కొంత సహాయం చేయండి” అని వేడుకున్నాడు.ఆ మాట విన్న వెంటనే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్పందించి, “అవసరమైన కర్రలు నేను ఇచ్చిస్తా” అని హామీ ఇచ్చారు. మాట ప్రకారమే గురువారం ఎమ్మెల్సీ కార్యాలయంలో శ్రీనివాసులకు చేతికర్రలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు ం మామిడిపల్లి ఎంపిటిసి కాట్న రవీందర్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, పోమలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, నాయకుడు నాగిళ్ల వెంకటేష్ చేతుల మీదుగా సహాయక కర్రలు అందజేయడం జరిగింది.వారు మాట్లాడుతూ, “వికలాంగుల సమస్యల పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చూపుతున్న స్పందన అభినందనీయమైనది. వెనకబడిన వర్గాల కష్టసుఖాల్లో ఆయన ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తున్నారు” అని అన్నారు.ఈ సందర్భంలో కందివనం మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## సరిపడా యూరియా నిల్వలు

### ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట మండలం కేంద్రం లోని ప్రాథమిక సహకార సంఘాన్ని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు,భౌతిక నిల్వలతో పాటు స్టాక్ రిజిస్టర్, రైతు వారి సేల్ రిజిస్టర్లను ఇంచార్జ్ కలెక్టర్ పరిశీలించారుఇప్పటివరకు బచ్చన్నపేట మండలంలోని తొమ్మిది కేంద్రాల ద్వారా, సబ్ సెంటర్ల ద్వారా రైతులందరికీ యూరియా సరఫరా చేయడం జరుగుతుందని మండలంనకు ఇప్పటివరకు వివిధ డీలర్ల ద్వారా 848 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా జరిగిందన్నారు ఈ సెప్టెంబర్ మాసానికి గాను బచ్చన్నపేట మండలానికి 270 మెట్రిక్ టన్నుల యూరియా అవసరానికి గాను ఇప్పటివరకు 198 మెట్రిక్ టన్నుల యూరియా అయ్యిందన్నారు అనంతరం ఎంపీడీఓ కార్యాలయాన్ని ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీన్ , ఇందిరమ్మ ఇళ్ల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించి వేగవంతం చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమం లో డీపీవో స్వరూప, మండల వ్యవసాయ అధికారి, విద్యాకర్ రెడ్డి, ఎమ్మార్వో రామానుజాచారి, సీఈఓ బాలస్వామి ఏ ఈ ఓ లు పాల్గొన్నారు

## కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

సెప్టెంబర్18మన సాక్షి గొంతుకఆత్మకూరు(యం)మండలం తిమ్మాపురం గ్రామంలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ హాస్పటల్ చే ఉచిత మెడికల్




క్యాంపు నిర్వహించడం జరిగింది,ఈ క్యాంపు లో తిమ్మాపురం గ్రామ ప్రజలకు 82 మందికి ఉచితంగా బిపి,షుగర్ పరీక్షలు చేసి మోకాళ్ళ నడుము నొప్పులు,నరాల బలహీనత,గ్యాస్ ట్రబుల్,అల్సర్,దగ్గు,దమ్ము,సర్ది, గొంతునొప్పి,జ్వరం,రక్తం తక్కువ ఉన్న,బలానికి మందులు,ఆకలి లేకపోవుట,చిన్నపిల్లలకి సర్ది, జ్వరం,ఆకలి లేకపోవడం,ఇలా కొన్ని రకాల వ్యాధులకు,22 రకాల మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది,అదేవిధంగా హాస్పటల్ డాక్టర్లు మాట్లాడుతూ అవసరమైన వారికి టెస్టులు, స్కానింగ్లు,ట్రీట్మెంట్,ఆపరేషన్లు కూడా ఉచితంగా చేస్తామని చెప్పారు చెవి,ముక్కు,గొంతు, థైరాయిడ్,గడ్డలు,కణుతులు, అర్షమొలలు, అపెండెక్స్,హెర్నియా, బీజనరం,పెద్ద ప్రేగు సమస్య,కంటి ఆపరేషన్,బాడీలో ఎక్కడైనా రాడ్లు ఉంటే ఉచితంగా తీసివేయడం కాళ్లలో నరాలు ఉబ్బడం,అల్సర్, గర్భసంచి సమస్యలు,ఫ్యామిలీ ప్లానింగ్ ఇలాంటి అన్ని వాటికి ఉచితంగా ఆపరేషన్ ఈ క్యాంపు ద్వారా హాస్పిటల్ కు తీసుకువెళ్లి చేస్తామని చెప్పారు,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



సెప్టెంబర్18మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవాపక్ష భాగంగా స్వచ్ఛభారత్ నిర్వహించడం జరిగింది, స్వచ్ఛభారత్ భాగంగా శివాలయం శుద్ధి చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ బొబ్బలి ఇంద్రారెడ్డి,కిసాన్ జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ,బూత్ అధ్యక్షులు వెంకటయ్య, మండల స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ మజ్జిగ నరేష్, బిజెపి నాయకులు పరకాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

మన సాక్షి గొంతుక



# ఆపదలో ఆసరాగా నిలుస్తున్న ఆపద్బాంధవుడు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్‌నగర్, సెప్టెంబర్ 17 (మన సాక్షి గొంతుక):కేశంపేట మండలం లో, బడుగు బలహీన వర్గాల పక్షాన ఎప్పుడూ నిలబడి, ఆపదలో ఉన్నవారికి తోడుగా నిలుస్తూ ఆపద్బాంధవుడిగా పేరొందిన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పై ప్రజల్లో ఆదరణ, ఆప్యాయత మరింతగా పెరుగుతోంది.కేశంపేట మండలంలోని కొత్తపేట, ఇప్పలపల్లి గ్రామాల్లో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల గ్రామాల్లోనే స్థానిక నాయకుల చేతుల మీదుగా అందజేశారు.కొత్తపేట గ్రామానికి చెందిన కొండి రమేష్, ప్యారసాని లక్ష్మమ్మ, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కొమ్ముగారి అశ్విత్, కొమ్ముగారి అక్షయ్ కుమార్ లకు చెక్కులు మంజూరయ్యాయి.ఈ చెక్కులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్సీపై తమ అభిమానాన్ని, ఆప్యాయతను వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యాఖ్యలు:"సమాజంలోని వెనుకబడిన వర్గాలు, బలహీన వర్గాలకు అండగా నిలవడం నా ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నాను. సీఎంఆర్ఎఫ్ సహాయం పేద కుటుంబాలకు ఊరటగా ఉంటుంది. బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల కోసం పోరాడుతుంటే వారిపై పెట్టే అక్రమ కేసులకు ఎవరూ భయపడవద్దు. అవసరమైతే కార్యకర్తల కోసం ఎక్కడికైనా వెళ్లడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రజా సమస్యల పరిష్కారంలో, పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ అండగా ఉంటాను" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకర్ నవీన్ కుమార్, మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి జంగయ్య, కేశంపేట మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, అల్వాల్ మాజీ సర్పంచ్ శ్రీను, పోమలపల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, తొమ్మిది రేకుల మాజీ ఎంపిటిసి యాదయ్య, నిడదవెల్లి మాజీ సర్పంచ్ జంగయ్య, సంతాపూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు నాగిళ్ల వెంకటేష్, బద్రు నాయక్, నరేష్, సాజీద్, ఇప్పలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్, క్రిష్ణ, కుమార్ గౌడ్, కర్నాటి దర్శన్, మహేందర్ రెడ్డి, రజినీకాంత్ గౌడ్, వెంకటయ్య, సంతోష్, భాను, విజయ్, మురళి, గడ్డమెది శ్రీను, రామస్వామి, సహదేవ్, సత్తయ్య, డాక్టర్ వెంకటేష్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో.. శ్రీశైలం హైవే అవేర్ హాస్పిటల్ నుండి తిమ్మాపూర్ వరకు డబుల్ లైన్ రోడ్ కొరకు కేంద్ర ప్రభుత్వం సి.ఆర్.ఐ.ఎఫ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ఈ మేరకు ప్రకటించింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. శ్రీరాములు మాట్లాడుతూ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులను గమనించిన కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకెళ్లి డబుల్ లైన్ రోడ్డు నిర్మించాలని కోరగా గడ్కారీ సానుకూలంగా స్పందించి అవేర్ హాస్పిటల్ నుండి లేమూరు మీదుగా తిమ్మాపూర్ వరకు 14 కిలోమీటర్లకు గాను 38 కోట్లు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీకి, గంగాపురం కిషన్ రెడ్డికి మరియు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మహేశ్వరం నియోజకవర్గ ప్రజల తరఫున శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు.



# పిఏసిఎస్ నూతన చైర్మన్ గా మహిళ ప్రమాణ స్వీకారం



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రాచకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా దళిత మహిళ ప్రమాణ స్వీకారం చేశారు. వివరాలలోకి వెళ్తే.. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం రాచకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ గా దండుమైలారం గ్రామానికి చెందిన దళిత మహిళ మంచాల అంజమ్మ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించానాన్ని తెలిపారు. నాపై నమ్మకంతో పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు పొందినదుకు నమ్మకాని వమ్ము చేయకుండా రైతుల సమస్యలను పరిష్కరించడం లో ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు.



# షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన పారిజాత నరసింహారెడ్డి



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల ధాతునగర్ లో షార్ట్ సర్క్యూట్ తో ధ్వంసం అయిన నివాసాలను పరిశీలించిన మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఇక ముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పోరెడ్డి భాస్కర్ రెడ్డి, గజ్జెల రాంచందర్, బల్వంత్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పోరెడ్డి సురేందర్ రెడ్డి, అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# దత్తాత్రేయను కలిసిన బజారు భిక్షపతి

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి మర్యాద పూర్వకంగా కలిశారు. దసరా పండుగ వేడుకల సందర్భంగా దత్తాత్రేయ నిర్వహిస్తున్న 'అలయ్ బలయ్' కార్యక్రమం నేపథ్యంలో పలువురి ఆధ్వర్యంలో బండారు దత్తాత్రేయను కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. అలయ్ బలయ్ కార్యక్రమం సామాజిక సమైక్యత, సేవా భావనలను ప్రోత్సహించి ఐక్యతా భావాన్ని బలోపేతం చేసే కార్యక్రమంగా అభివర్ణించారు. రాజకీయాలకు అతీతంగా వివిధ రంగాల ప్రముఖులను ఏకతాటిపైకి తీసుకొచ్చి సమైక్యతా భావనను బలోపేతం చేసే ఈ కార్యక్రమం అసాధారణమైనదని ప్రశంసించారు. బండారు దత్తాత్రేయ సేవలు దేశం, రాష్ట్రాల అభివృద్ధికి మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ కురుమ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మకూరు సబ్ స్టేషన్ వద్ద కారు-బైకు డి..



సెప్టెంబర్18మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండలం పరిధిలో రాయగిరి-మోత్కూర్ ప్రధాన రహదారిలో సబ్స్టేషన్ వద్ద షిఫ్ట్ డిజైర్ %ు 07 ఖీఎ% 3388 కారు,%ూ 29 ్% 7456 గల స్పెండర్ బైక్,రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి,ప్రమాదానికి గురై గాయపడిన వారు వలిగొండ మండలం,తుర్కపల్లి గ్రామం, పారుపల్లి సోములు,అతని కూతురు పారుపల్లి రాణిగా,పోలీసులు గుర్తించారు,వారి పరిస్థితి విషమంగా ఉండడంతో గాయపడిన వారిని వెంటనే 108 అంబులెన్స్ లో బోనగిరికి తరలించడం జరిగింది,స్థానిక సీఐ హనుమంతు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు,




# మిఠాయి బండార్ కు మున్సిపల్ అధికారుల రూ. 5 వేల జరిమానా

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు రామంతపూర్ లో గల మిఠాయి భండార్ యందు వంటశాలలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేనందున గురువారం మున్సిపల్ అధికారులు ఆకస్మికంగా వెళ్లి, పరిశీలించి వారికి రూ. 5 వేల జరిమానా విధించారు. హోటల్, స్వీట్ హౌస్ లను యజమానులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ యోగేష్ సూచించారు. పరిశుభ్రత పాటించుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలను పరిష్కరించండి




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల ను తక్షణమే పరిష్కరించాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బోనకల్ లో గురువారం ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సమస్యలు విలియతాండం చేస్తుంటే ప్రభుత్వం ఆంటి అంటనట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ కనీసం విద్యారంగం పట్ల విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు.విద్యారంగం పట్ల గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబించిందో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విద్య వ్యతిరేక విధానాలని అవలంబిస్తుందన్నారూ శిథిలావస్థకు చేరుకున్న భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించి విద్యార్థుల అనుగుణంగా మరుగుదొడ్లు మూత్రశాలను మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విద్యారంగానికి పెద్దపీటమేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం నేటికీ హామీలు అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అదేవిధంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ మంజూరు చేయాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర ప్రభుత్వంపై ఆందోళనకు సిద్ధం అవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా,వంశి,మనోజ్,ఏఐఎస్ఎఫ్ బోనకల్ మండల నాయకులు సాయి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి
గొంతుక
శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

# ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు ఇందూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అన్ని కులవృత్తులల్లో కెల్లా మేదరి వృత్తి ప్రాముఖ్యత చాలా ఉందని, వ్యక్తి పుట్టినరోజు నుండి చనిపోయే వరకు ప్రతి సందర్భంలో మేదరి పని ఇమిడి ఉందన్నారు. ప్రతి కార్యంలో వెదురు బొంగులు వాడకం ఉంటుందని, మేదరుల కుల వృత్తి కి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందన్నారు. రాష్ట్రంలో మేదరుల జనాభా ప్రాతిపదికన తక్కువగా ఉండడంతో అందరూ కలిసికట్టుగా, రాజకీయంగా చైతన్యం చెంది, ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందాలని అన్నారు. సంఘాన్ని అభివృద్ధి చేయడానికి ప్రతి ఒక్కరు అన్ని కార్యక్రమాలకు విధిగా హాజరుకావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి మహేంద్ర రాష్ట్ర సంఘం అధ్యక్షులు జెర్రిగల శ్రీనివాస్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ కంబళ్లపల్లి గురునాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్, పిఎసిఎస్ చైర్మన్ ఎదుళ్ల పాండురంగారెడ్డి, మేదరి రాష్ట్ర ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి మాదిరే నాగరాజు, రంగారెడ్డి జిల్లా ఇందూరి చెన్నయ్య, జిల్లా కోశాధికారి యలమల యాదగిరి, జిల్లా ప్రచార కార్యదర్శి నోముల మహావీర్ మేదరి, మేదర సంఘం రాష్ట్ర జిల్లా మండల నాయకులు, మేదరి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

## మండల అధ్యక్షుడు టీ.యాదిష్ ఆధ్వర్యంలో వీరేందర్ గౌడ్ సన్మాన కార్యక్రమం



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో.. బిజెపి మండల అధ్యక్షులు యాదేశ్ మాట్లాడుతూ...బిజెపి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నూతనంగా నియమితులైన తుళ్ళ వీరేందర్ గౌడ్ ని బిజెపి మండల అధ్యక్షులు టీ.యాదిష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు అయిల్లా యాదయ్య గౌడ్,దేశ్య నాయక్,ఉపేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు టీ.యాదిష్ మాట్లాడుతూ:-వీరేందర్ గౌడ్ పార్టీకి అందిస్తున్న విశేష సేవలు ప్రశంసనీయమైనవి.రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి ఆయన నాయకత్వం దిశా నిర్దేశం చేస్తుంది.భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో బిజెపి మరింత బలంగా ఎదగడానికి ఆయన కృషి చేస్తారు అని పేర్కొన్నారు.జిల్లా నాయకులు కూడా మాట్లాడుతూ వీరేందర్ గౌడ్ నియామకం ప్రతి కార్యకర్తలో ఉత్సాహాన్ని నింపింది.ఆయన మార్గదర్శకత్వంలో పార్టీని ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి తీసుకువెళ్లడానికి కృషి చేస్తాం అని తెలిపారు.తుళ్ళ వీరేందర్ గౌడ్ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ కార్యకర్తల సహకారంతోనే పార్టీ విజయాలు సాధ్యమవుతాయి.ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని ప్రదర్శించారు



# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ప్రాధాన్యం

షాద్‌నగర్, సెప్టెంబర్ 17 (మన సాక్షి గొంతుక) ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఫరూక్ నగర్ మండలానికి చెందిన రూ.15 లక్షల విలువైన 48 చెక్కులను ఆయన పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు వ్యక్తిగతంగా అందజేశారు.ఎమ్మెల్యే శంకర్ వివరించారు %-% ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ, ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి లోపాలు రావద్దని, ఆరోగ్యశ్రీ మరియు సీఎం సహాయనిధి కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నాయని అన్నారు.ప్రజలకు అండగా ప్రభుత్వంనిరుపేదలు వైద్యం కోసం వేలు, లక్షలు వెచ్చించాల్సిన అవసరం లేకుండా, ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా నిలబడుతుందని, వారి ఆరోగ్యాన్ని నిరంతరం రక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ అన్నారు.గత ప్రభుత్వాల వల్ల ఏర్పడిన ఆర్థిక సమస్యలను ఎదుర్కొన్నప్పటికీ, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ చిత్తశుద్ధికి ప్రాధాన్యం అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో చల్లా శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన అంగన్వాడీల శిక్షణ కార్యక్రమం.....

తిరుమలాయపాలెం సెప్టెంబర్ 18 (మన సాక్షి గొంతుక )తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబందించిన అంగన్వాడి సెంటర్ల నుండి గత మూడు రోజులుగా ఎంపీడీవో ఆఫీసులో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోసిషన్ బి పడాయిబి అనే కార్యక్రమం పై కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన కొత్త పథకాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో చేపట్టాలని నవ చేతన ఆదర్శ శీలం అనేవి కొత్త పథకాలను తీసుకొచ్చారు ఇందులో భాగంగా ఒకరోజు పోషణ గురించి రెండవ రోజున పిల్లలకు గ్రోతింగ్ ఏ విధమైన పోషక పదార్థాలు అందించాలి అనే విషయాల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ప్రస్తుతం అంగన్వాడి ద్వారా అందిస్తున్న పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను ఇంకా మెరుగుపరిచి పిల్లలకు ఏ విధంగా గుర్తు వస్తుంది అనేది తెలుసుకునేలా అంగన్వాడి కేంద్రాల నుంచి సరఫరా చేయాలని తద్వారా అంగన్వాడీల కేంద్రాలకు పిల్లల సంఖ్య పెరగటం ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెరిగి పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు అలవాటు చేస్తారని తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత సూపర్ వైజర్ సావిత్రి చిన్న సావిత్రి లక్ష్మి ఉమా పుష్ప యుడిసి రామారావు మరియు మండలంలోని అన్ని అంగన్వాడీ సెంటర్ల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# మృతి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మలిదశ ఉద్యమకారుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ స్థానిక 7 వ వార్డు హాలియా మున్సిపాలిటీ పుర ప్రముఖులు, అనుముల గ్రామ వాస్తవ్యులు కుందూరు భరత్ రెడ్డి ఆకస్మికంగా గుండెపోటు రావడంతో స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూము అనుముల గ్రామంలో వారి స్వగృహంలో కీర్తిశేషులు కుందూరు భరత్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి మరియు కాలే మస్తాన్ రావు, ముజ్జ శ్రీహరి, జూపల్లి సతీష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్వైరా నియోజకవర్గం ముసలిమడుగు గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో ముచ్చటించారు.అధ్యాపకులు బోధిస్తున్న పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా?మీరు బాగా చదువుతున్నారు?మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయి? డైట్ చార్ట్ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? అని బాలికలను ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ సందర్భంగా బాలికలు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిర్ణయించిన డైట్ మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారని చెప్పారు. ప్రతిరోజు గుడ్డు,అదేవిధంగా చార్ట్ ప్రకారం చికెన్,మాంసాహార వంటలను అందిస్తున్నారని చెప్పారు.పాఠ్యాంశాలను అధ్యాపకులు చక్కగా బోధిస్తున్నారని స్టడీ అవర్స్ లో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేస్తూ చదువు చెబుతున్నారని చెప్పారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురుకుల పాఠశాలలోని తరగతి గదులను, వంటశాలని తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు విద్యార్థినులకు డైట్ మెనూతో పాటు బాలికలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పి.ఎ.సి.ఎస్ మహేశ్వరం అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన జయమ్మకు డైరెక్టర్ నాగుల సత్యనారాయణ సన్మానం



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 18:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో...పి.ఎ.సి.ఎస్ మహేశ్వరం నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన చెన్రెడ్డి జయమ్మ ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ పాల్గొని,అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన జయమ్మ కి శుభాకాంక్షలు తెలిపారు.రైతుల అభ్యున్నతికి,అవసరమైన యూరియా సరఫరా మరియు ఋణాల మంజూరులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.అదనంగా,గ్రామీణ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సమయానుసారంగా చర్యలు తీసుకుంటామని,పి.ఎ.సి.ఎస్ ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని నాగుల సత్యనారాయణ పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు శ్రీనిధి పాఠశాల విద్యార్థుల ఎంపిక




మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్‌లో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు డి నాగ అఖిల్,బి ఉదయ్ శ్రీ,ఎస్ బాల పౌర్ణిక ఉత్తమ ప్రతిభ కనబరిచి 35వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లాల సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఖమ్మం జిల్లా తరఫున ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులు ఈ నెల 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ మండలంలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ఖమ్మం జిల్లా జట్టులో ఆడనున్నారు.ఈ సందర్భంగా పాఠశాల సమావేశంలో విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి అంజన బాబు,డైరెక్టర్ సిహెచ్ చందు విద్యార్థులు కృషి, పట్టుదలతో విజయాలు వరిస్తాయని అన్నారు.అలాగే పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు,పి.డి ప్రవీణ్ కుమార్ మరియు పి.ఇ.టి కరిష్మ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంద కృష్ణ మాదిగ రాక ను విజయవంతం చేయండి..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 18 హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలక్షన్ ప్రచారంలో వికలాంగులకు, చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ పెంచాలి లేకుంటే ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకోవాలని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగలు డిమాండ్ చేశారు.ఈ నెల 24న పరకాల నియోజకవర్గం లో జరుగు వికలాంగుల,చేయూత పెన్షన్ దారుల పరకాల నియోజకవర్గం సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయడం కోసం గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ అధ్యక్షతన జరిగిన పరకాల నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగలు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎలక్షన్ ప్రచారంలో వికలాంగులు చేయూత పెన్షన్ దారులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఈ నెల పెన్షన్ తీసుకుంటే మీకు వికలాంగులకు రూ,4016 లు చేయూత పెన్షన్ దారులకు రూ 2016 లు వస్తున్నాయి కానీ నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి మాకు అధికారం ఇస్తే వచ్చే నెల నుంచి వికలాంగులకు రూ,4016 లు ఉన్న పెన్షన్ రూ,6 వేలు చేయూత పెన్షన్ దారులకు రూ 4 వేలు ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక పెన్షన్ దారులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి కూటమి ప్రభుత్వం వికలాంగులకు రూ 6 వేలు భరోసా పెన్షన్ దారులకు రూ,4వేలు ఇస్తుందని,మంద కృష్ణ మాదిగ విజ్ఞప్తి మేరకు కండరాల క్షీణత ఉన్న వికలాంగులకు రూ 15 వందలు ఇస్తుందని తెలిపారు. లోటు బడ్జెట్ లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ లో పెన్షన్ పెంచి ఇస్తుంటే మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో పెన్షన్ పెంచకుండా ఎమ్మెల్యేల జీతాలు మాత్రమే పెంచుకుంటూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులను మోసం చేస్తోందని అన్నారు.పరకాల నియోజకవర్గం లో ఉన్న వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో పెన్షన్ పెంచడం కోసం జరుగుతున్న పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని మరియు ఈనెల 24న జరుగు పరకాల నియోజకవర్గం సన్నాహక సభకు విచ్చేస్తున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ రాకను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో .ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కార్యదర్శి శనిగరపు రవీందర్ మాదిగ,సుంచు రజిని కుమార్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నద్దునూరి రఘు మాదిగ , సోంపల్లి అన్వేష్ మాదిగ , మేకల రవి మాదిగ,వి హెచ్ పి ఎస్ ఆత్మకూరు మండల కన్వీనర్ ఆర్షం చిరంజీవి మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్ మాదిగ , మండల ఉపాధ్యక్షులు ఆర్షం సుధాకర్ మాదిగ,ధర్మసాగర్ మండల ఉపాధ్యక్షులు సింగారపు పవన్ మాదిగ , విహెచ్పీఎస్ నాయకులు ఎలుకటి బాలరాజు,సంజీవ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో హార్ట్ ఫుల్ నెస్ ఎక్స్పీరియన్స్ హెల్ప్ ప్రోగ్రాం

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ బి జైదాస్ సహకారంతో గత 3 రోజుల నుండి కె నారాయణరెడ్డిచే యోగా క్లాస్ లు నిర్వహించడం జరిగింది.విద్యార్థిని విద్యార్థులకు మరియు హెల్ప్ ఫుల్ నెస్ ప్రోగ్రాం ద్వారా మరి ఎన్నో మోటివేషన్ క్లాసులు నిర్వహించడం జరిగింది. దీని ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ఆత్మ ధైర్యం,పట్టుదల,కృషి, చదువుపై శ్రద్ధ ఆసక్తి కలిగి ఉండేలా నేర్పించడం జరిగింది. ఎన్ఎస్ఎస్ పిఓబి తౌరియా అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేణు గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు



హైదరాబాద్, సెప్టెంబర్ 17 (మన సాక్షి గొంతుక) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేణు గౌడ్ వారి జన్మదినం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నేతల ఉత్సాహభరిత పాల్గొనడం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచమల్ల జగన్, శంషాబాద్ ధోని ప్రాంతంలో వేణు గౌడ్ స్వగృహంలో ఫిర్యాదు పూర్వకంగా కలిశారు. జన్మదిన వేడుకలో శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఉన్నత పదవుల ఆకాంక్షరాచమల్ల జగన్ మాట్లాడుతూ, వేణు గౌడ్ కు ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్ష వ్యక్తపరిచారు. ఆయనకు అందరికీ ఆదర్శంగా నిలిచే నాయకత్వ లక్షణాలు ఉన్నాయని అన్నారు

## మార్కెట్ అభివృద్ధి కోసం కార్యసాధకుడిని అవుతా




మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్మెట్:గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం గురువారం ఉదయం బాట సింగారం పండ్ల మార్కెట్ లో నిర్వహించారు. సమావేశంలో పలు అంశాల పై చర్చించి, చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధి కోసం, రైతుల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ సిహెచ్,బాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్ శ్రీనివాస్ ,సభ్యులు అంజయ్య, లక్ష్మి,బండి మధుసూదన్ రావు,జైపాల్ రెడ్డి,రఘుపతి రెడ్డి,నర్సింహ,గోవర్ధన్ రెడ్డి,గణేష్ నాయక్ ,మచ్చేందర్ రెడ్డి,నవరాజ్ వెంకటేశ్వర్లు గుప్తా,ఇబ్రహీం తో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నివాళులర్పించిన నాగార్జున సాగర్ ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుగా ప్రతినిధి లింగారెడ్డి నక్కల నగర్ సాగర్ నియోజకవర్గం అనుముల మండలం అనుముల గ్రామానికి చెందిన కుందూరు భరత్ రెడ్డి గుండెపోటుతో మరణించారు. భరత్ రెడ్డి మరణవార్త తెలుసిన నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు.జైవిర్ రెడ్డి, మరియు ఏమ్మెల్సీ శంకర్ నాయక్ అనుములలోని భరత్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతికయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అనుముల మండలపార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి , చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్ యాదవ్, పిల్లి ఆంజనేయులు,కుందూరు శ్యామ్ సుందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.....





తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 18 (మన సాక్షి గొంతుక)అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు గురువారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ పాల్గొన్నారు.మేకలతండ గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, మేడిదపల్లి గ్రామంలో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు, 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణ పనులకు, తిమ్మక్కపేట గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కుక్కలతండా గ్రామంలో ఖమ్మం-వరంగల్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి కుక్కల తండా వయా భూక్యా తండ వరకు 3 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, ఇదే గ్రామంలో గతంలో 25 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని, ప్రస్తుతం మరో 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయలు, మంచినీటి పథకానికి 5.5 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, రాష్ట్ర వ్యాప్తంగా 11 లక్షల నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, గురుకులాల్లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జిలు పెంచామని అన్నారు.గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను మోసం చేస్తే, మన ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో మొదటి విడతలో 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, మిగిలిన అర్హులకు కూడా తదుపరి విడుతలలో తప్పనిసరిగా ఇండ్లు మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు మరో 3 సార్లు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిధులు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారాం రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ బీరోలు సొసైటీ అధ్యక్షులు రామ సహాయం నరేష్ రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వనవాసం నరేందర్ రెడ్డి నల్లమల్ల ప్రతాప్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు మాజీ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ రామ సహాయం అరవింద్ రెడ్డి లంజపల్లి శ్రీనివాస్ మండల యూత్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ ఇస్లావత్ ఎంటెక్ రవి నల్లబెల్లి లింగన్న గుగ్గిళ్ళ అంబేద్కర్ గోళ్ళ లింగయ్య మోర విజయపాల్ రెడ్డి మెంటం వెంకటేశ్వర్లు రావుల వెంకటరెడ్డి వరిగడ్డి సాగర్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బంజార గిరిజనుల పై దుష్ప్రచారం ఆపండి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా ఎస్టీ జాబితా నుంచి బంజారాలను తొలగించాలని దృష్ ప్రచారం చేస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబూరావు లకు తగిన గుణపాఠం చెప్పాలని బంజారాల తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలిపారు.హాలియా బాలుర గిరిజన కళాశాల లో టి ఆర్ జి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్ అధ్యక్షతన బంజారా లు ఎస్టీ జాబితా రిజర్వేషన్లు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత పార్లమెంట్ సాక్షిగా ఎస్టీ జాబితాలో ఒక సమూహాన్ని కలపాలంటే ఐదు ప్రత్యేకమైన లక్షణాలు కలిగి ఉన్నటువంటి వారిని ఎస్టీ జాబితాలో కలుపుకోవచ్చని రాజ్యాంగంలో ఉందని గుర్తు చేశారు అవి 1 ప్రత్యేకమైన భాష, 2 వేషధారణ, 3 వెనుకబాటు 4 విద్య లో వెనుకబాటు,5 పట్టణాలకు దూరంగా ఉండటం వీటి ద్వారానే కలిపారు అనే విషయాన్ని తెల్లం వెంకట్రావు సోయం బాబురావు లకు తెలుసుకోవాలని అన్నారు.కెసిఆర్ టిఆర్ఎస్ గవర్నమెంట్లో ఎస్టీ ఉపకులాల్లో ఇలాగే గొడవలు లేపి గిరిజనులకు ఉపయోగపడే జీవాధారమైన జీవో నెంబర్ మూడును అప్పుడు రద్దు చేశారని గుర్తు చేశారు మళ్లీ ఇలాంటి గొడవలు లేపి గిరిజనులకు ఏదో ప్రమాదం తీసుకొచ్చే విధంగా పాలకులు ఉన్నారని దాన్ని గ్రహించి బంజారాలు గిరిజనులు చైతన్యవంతంతో ఎదుర్కోవాలని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్జిఎస్ రాష్ట్ర ఉద్యోగస్తుల విభాగ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంఈఓ జటావత్ చంద్రుడు నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మేరావత్ముని నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దీరావత్ హరినాయక్ నజీర్ నాయక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదబాంధవుడు పోతుల రాముల యాదవ్....

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలోగత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్న సామాజికవేత్త ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ మరో రెండు నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచారు. ఇటీవల మృతి చెందిన దోల కొండ ఐలమ్మ, గద్ద బుచ్చి రాజమ్మ మృతుల కుటుంబాలను పరామర్శించి, మనోధైర్యాన్ని నింపి నేనున్నానని ధైర్యాన్ని, ఇచ్చి ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలోవీరి వెంట బుడిగ రామచంద్రం, రేణిగుంట సత్యనారాయణ, మామిడి ఐలయ్య, కోక్కల కొండ సిద్దయ్య,అవధూత చంద్రయ్య, నర్సింగ చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.







# శ్రమదాన కార్యక్రమం



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండల కేంద్రంలోభారత ప్రధాని నరేంద్ర మోడీ 75 జన్మదిన సందర్భంగా సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా మల్యాల బ్లాక్ చౌరస్తా నుండి మల్యా ఎక్స్ రోడ్ వరకు బిజెపి మల్యాల మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. కిల్లెట్ రమేష్. బోట్ల ప్రసాద్. బొమ్మెన పరమేష్. పంబాల గంగాధర్. సంత శ్రీకాంత్ రెడ్డి. కటకం లత. పులి సంకీర్త్. డబ్బు గోవర్ధన్ రెడ్డి. గుండెటి గంగారం. ముత్యాల మధు. కటకం హర్షవర్ధన్. తదితరులు పాల్గొన్నారు.



## దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుందురు జైవిర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం,అనుములవారిగూడెం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినా కుందూరు జైవీర్ రెడ్డి అనుముల వారి గూడెం విచ్చేసి రావుల సైదయ్య అల్లుడు అయినా నడ్డి దయాకర్ మరణ వార్త తెలుసుకొని వారి తల్లిదండ్రులైన నడ్డి పెద్దయ్య లక్ష్మమ్మ మరియు భార్య స్వప్న పిల్లలను పరామర్శించి వారికి అండగా ఉంటానని ధైర్యం చెప్పి వారిని అన్ని విధాల ఆదుకుంటానని అండగా నిలచడం జరిగినది వారి వెంట మన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మరియు మన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసాని చంద్రశేఖర్, మరియు జిల్లా నాయకులు, గౌరీ రాజా రమేష్ యాదవ్, మరియు ఏడో వార్డు ఎనిమిదో వార్డు 9వ వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ ఎక్స్ వైస్ చైర్మన్ పెళ్లి ఆంజనేయులు మరియు దీపావత్ ప్రసాద్ నాయక్ డీలర్ సైదులు సంద్ర వెంకటేశ్వర్లు గొర్ల ఈదయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు, ప్రజా ఉద్యమకారుడిగా జియావుద్దీన్



తిరుమయపాలెం, సెప్టెంబర్ 18 //మన సాక్షి గొంతుక //యూటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోశాధికారి, సీపీఎం రాష్ట్ర నాయకులు ఎస్.డి. జియావుద్దీన్ సంస్మరణ సభకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గురువారం హాజరై సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... జియావుద్దీన్ ఆశ్రమ పాఠశాలలో హెడ్మాస్టర్ గా, వార్డెన్‌గా పనిచేసి అనేక ఆదివాసీ విద్యార్థులకు ఉత్తమ విద్యాబోధన అందించారని గుర్తుచేశారు. ఆయన ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడిగా, ప్రజా ఉద్యమకారుడిగా చేసిన సేవలు, విద్యా, సామాజిక రంగాల్లో ముద్ర వేసిన కృషి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ఐద్వా నాయకురాలు చింతల మౌనిక మాట్లాడుతూ భవిష్య ఉద్యమాలు జియా గారి%శ్రీ% ఆదర్శంతో పని చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నవ తెలంగాణ జనరల్ మేనేజర్,జియావుద్దీన్ కుమారుడు ఎస్ డి జావిద్ మాట్లాడుతూ మా నాన్నగారి ఆశయాలు ముందుకు తీసుకెళ్తామని, చివరి వరకు సిపిఎం పార్టీలో కొనసాగుతామని తెలియజేశారు.ఈ సంస్మరణ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, గొర్రెపాటి రమేష్, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రజా పందా మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, తుళ్లూరు నాగేశ్వరరావు వశపంగు వీరన్న దాసరి మహేందర్ పోలే పొంగు ముత్తయ్య రామసాయం నరేష్ రెడ్డి తంబూరి దయాకర్ రెడ్డి కొప్పుల అశోక్ చావా శివరామకృష? బెల్లం శ్రీనివాస్ ఎన్నబోయిన రమేష్ రావుల వెంకటరామిరెడ్డి బింగి రమేష్ అంగిరేకుల నరసయ్య కొమ్ము నాగేశ్వరరావు నెర్సుల వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోలే పొంగు సురేష్ ఇతర పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు.



## లీడ్ ఇండియా పౌండేషన్ కార్యక్రమం

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 18 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)ధర్మపురి పట్టణంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల యందు గురువారం లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి అడ్లూరి కాంతా కుమారి, హాజరైప్రసంగించడం జరిగింది. లైఫ్ అండ్ విజన్ అనే శీర్షిక ఆధారంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంతా కుమారి విద్యార్థినిలు కచ్చితంగా ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికోసం కృషి చేయాలని ఓటమి చెందిన దిగులు పడకుండా లక్ష్యాన్ని చేరేవరకు పోరాడాలని, తాను ఏ విధంగా కష్టపడి జీవితంలో ఒక ప్రొఫెసర్ స్థాయికి ఎదిగాను అనే విషయాన్ని కూడా విద్యార్థినులతో పంచుకోవడం జరిగింది. ముఖ్యంగా మహిళలు సోషల్ మీడియా పట్ల చాలా జాగ్రత్త వహించాలని, సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించాలని తల్లిదండ్రులను గురువులను గౌరవించాలని,జీవితంలో ఎదురయ్యె ఎన్నో సమస్యలను ధైర్యంతో ఎదుర్కోవాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకురాలు కే లక్ష్మి, లీడ్ ఇండియా శిక్షణ సమన్వయకర్త, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపునులు తాడూరి శ్రీనివాస్ ఆచార్య, టీచర్లు మంగ,సువర?,కవిత, సహజ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మైనర్ ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపరాదు




జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 18 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)ఎన్ఎస్వి జూనియర్ కళాశాల జగిత్యాల విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన సదస్సు. రామకృష? విద్య సంస్థల వారి ఎన్ ఎస్ వి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ సంబంధించి వివిధ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఇట్టి సదస్సులో పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, అతివేగం, తదితర అంశాలను వివరిస్తూ దానివల్ల కలిగే అనర్థాలను, చట్టపరమైన నిబంధనలను వివరించినారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పల్లెర్ల నరేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ట్రాఫిక్ నియమాలు పాటించాలి: చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. గురువారం రాత్రి శంకర్ పల్లి పట్టణ పరిధిలో వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ వాహనాలను ఎట్టి పరిస్థితిలోనూ రోడ్లపై నిలపరాలన్నారు. యూటర్న్ చేసేటప్పుడు అవతలి రోడ్డుపైన వస్తున్న వాహనాలను గమనించి ఎలాంటి వాహనాలు రానప్పుడు మాత్రమే యూటర్న్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్రీనివాస్ ఉన్నారు.

## జ్యూస్ తాగుతూ గుండెపోటుతో మృతి చెందిన యువకుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:జ్యూస్ తాగుతూ గుండెపోటుతో యువకుడు మరణించిన సంఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా పల్లిపాడు గ్రామానికి చెందిన మేడ ఏకలవ్య 30 సంవత్సరాలు. తండ్రి భద్రయ్య, ఉద్యోగం కోసం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఒక రూమ్ లో ఉంటున్నాడు. బుధవారం రాత్రి 8:30 గంటల సమయంలో ట్రెండ్ ముందు జ్యూస్ పాయింట్ వద్ద జ్యూస్ తాగుతూ అకస్మాతుగా కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేశారు.